ప్రజాశక్తి

బుధవారం 22 జనవరి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

కలెక్టర్ ఫొటోతో సందేశాలు

- వివిధ ఫోన్ నెంబర్లతో మెసేజ్‌లు
- పోలీసులకు ఫిర్యాదు చేయాలన్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

హ్యాకర్లు కలెక్టర్ గుర్తింపుని కూడా దుర్వినియోగం చేసే చర్యలకు పాల్పడుతున్నారు. వివిధ ఫోన్ నెంబర్లతో కలెక్టర్ ఫొటోతో పలువురికి మెసేజ్‌లు పెడుతున్నారు. కలెక్టర్ గుర్తింపును దుర్వినియోగం చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల కలెక్టర్ జె.వెంకటమురళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు నుంచి కలెక్టర్ ఫొటో, గుర్తింపు చిహ్నాలతో ఎవరికైనా ఎలాంటి సందేశాలు వచ్చినా స్పందించవద్దని ▶ 2లో



కలెక్టర్ ఫొటోతో ఓ సెల్‌కు వచ్చిన మెసేజ్

ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు రంగం సిద్ధం

- నేడు భూముల పరిశీలనకు రానున్న కేంద్ర విమానయాన సంస్థ ప్రతినిధులు

ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పేందుకు

కమ్యూనిస్టులు కృషి చేయాలి

- మార్క్సిస్ట్ సంపాదకులు ఎస్.వెంకట్రావు పిలుపు

సెమినార్‌లో మాట్లాడుతున్న ఎస్.వెంకట్రావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చే ప్రజాస్వామ్యం స్థానే శ్రామికవర్గ ప్రయోజనం చేకూర్చే ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పేందుకు కమ్యూనిస్టులు కృషి చేయాలని మార్క్సిస్ట్ సంపాదకులు ఎస్.వెంకట్రావు పిలుపు నిచ్చారు. మంగళవారం నాడు సుందరయ్య భవన్‌లో లెనిన్ శత వర్ధంతి ముగింపు సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ ఏర్పాటుచేసిన 'పెట్టుబడి-ప్రజాస్వామ్యం' అంశంపై సెమినార్ నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ మాబు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో వెంకట్రావు మాట్లాడారు. కమ్యూనిస్టులు పెట్టుబడిదారీ రాజ్యాంగ వ్యవస్థను సోషలిస్టు విప్లవం ద్వారా మార్చవచ్చని లెనిన్ నిరూపించినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రష్యాలో నియంతత్వ పాలనకు వ్యతిరేకంగా సోషలిస్టు ఉద్యమాలు నిర్మించేందుకు చేసిన కషిని వివరించారు. కార్మికులకు కనీస పనిగంటలు, కనీస పని దినాలు, మహిళలకు ప్రసూతి సెలవులు, మహిళలకు ఓటు హక్కు, పేదలకు భూ పంపిణీ వంటి సంస్కరణలు ప్రపంచంలోనే మొదటిసారి రష్యాలో ప్రవేశపెట్టిన ఘనత లెనిన్‌కు దక్కుతుందన్నారు. చైనాలో భూ సంస్కరణలు చేపట్టడం లెనిన్ ఇచ్చిన స్ఫూర్తిగా పేర్కొన్నారు. ఏ వర్గం అధికారంలో ఉంటే ఆ వర్గ ప్రయోజనాలను కాపాడేందుకు ఏర్పడిన రాజ్యాంగ శక్తులను ఉపకరించేందుకు ప్రజాస్వామ్యం దోహదపడుతుందన్నారు. 1991లో అంబానీ సపోర్టుతో అధికారం చేపట్టిన అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఆర్థిక సంస్కరణలు అమలుకు మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంటుకు ఎంపిక కాకుండానే రాజ్యసభకు నామినేట్ ▶ 2లో

స్నేహశీలికి నీరాజనం

జననం : 17-11-1978

మరణం : 08-01-2025

మైత్రికి ప్రాణమిచ్చే మిత్రమా ...
ఆపన్నులను అదుకునే నేస్తమా ...
మా మదిలో ఇంకిపోని సజీవ జ్ఞాపకం నీవు ...
నీవు చూపిన ప్రేమాభిమానాలు జన్మజన్మలకు మరపురానివి.
అభిమానుల కనులలో అశ్రువులు నింపుతూ నిష్క్రమించిన నీకు ...
మా హృదయ నివాళులు అర్పిస్తూ ...
సదా నీ జ్ఞాపకాలతో ...
నీ ఆత్మీయ సహచారుల స్నేహా సుమాంజలి

కీ.శే. శ్రీ యర్రా రాజేంద్రప్రసాద్ (కిరణ్) గారు
కె.బిట్రగుంట, ప్రకాశం జిల్లా

డా॥ ప్రకాష్ చవల
MBBS, D.Ortho.,DNB.Ortho.,MCH(Ortho),FIAA
డైరెక్టర్ : ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
ఒంగోలు

డా॥ మలినేని పెరుమాళ్ళు
ఛైర్మన్ : మలినేని లక్ష్మయ్య గ్రూప్ ఆఫ్ కాలేజ్‌స్
& ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్
సింగరాయకొండ

షేక్ లియాఖత్
ప్రొప్రయిటర్ :
బిలాల్ గ్రూప్ ఆఫ్ హోటల్స్
ఒంగోలు

మామిడి రాధాకృష్ణ(కిట్టు)
వెంకటేశ్వర గ్రానైట్స్
కె.బిట్రగుంట

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళిని చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధికి కషి చేయాలని అని కోరారు. చీరాల నియోజవర్గంలో టూరిజం డెవలప్‌మెంట్, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించడానికి ప్రణాళిక, ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులకు సంబంధించిన నివేదికలు ఎమ్మెల్యే కలెక్టర్‌కు అందజేశారు.

పూలమొక్క అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ఎక్సైజ్ కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి - రేపల్లె : మద్యం దుణకాణాలను ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. స్తానిక ఎక్సైజ్ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. మూడో విడత చలానా వివరాల గురించి అడిగి తెలుసుకున్నార .ఈ కార్యక్రమంలో రేపల్లె ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌సిఐ దివాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నగరం : స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయాన్ని బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మూడో విడత చలనాల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఒ మార్టూరి శ్రీ రామ్ ప్రసాద్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటక రంగానికి పూర్వ వైభవం తీసుకురావాలి

ప్రజాశక్తి-బాపట్ల

తెరమరుగవుతున్న సాంఘికచ పౌరాణిక రంగస్థల నాటకాలకు పూర్వవైభవం తేవడానికి నేటి యువతరం ముందుకు రావాలని ప్రముఖ రంగస్థలం నటుడు, జాతీయ రంగస్థల పురస్కార గ్రహీత సంగాని ఏడుకొండలు తెలిపారు. తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ స్థాయి మొదటి వార్షికోత్సవం సందర్భంగా విజయవాడ చిట్టినగర్ కళ్యాణమండపంలో నిర్వహించిన జాతీయ రంగస్థల పురస్కారాల ప్రధానోత్సవంలో రంగస్థలం పురస్కార గ్రహీత ఏడుకొండలు మాట్లాడారు. నేటి పరిస్థితుల్లో సమాజాన్ని మేలుకొలిపే ఇతివత్తంతో నాటకాలు ప్రదర్శితం కావాలన్నారు. అందుకు నేటి యువకులు సెల్ ఫోన్‌లకు అంకితం కాకుండా రంగస్థలం ద్వారా నేడు జరుగుతున్న అనేక ఆన్ లైన్ మోసాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించేందుకు రంగస్థల నాటకాలు, కళారూపాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. ట్రస్ట్ చైర్మన్ మానవరం గౌరీ శంకర్ మాట్లాడుతూ నాటకరంగం, కళారూపాల్లో భాగంగా బాపట్ల మండలం ఆదర్శనగర్‌కు చెందిన కళాకారుడు సంగాని ఏడుకొండలు మూడున్నర దశాబ్దాలుగా అనేక రంగస్థల నాటకాలు ప్రదర్శిస్తూ ప్రతిభ కనబరుస్తున్నట్లు తెలిపారు. జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ సభలో ప్రదర్శించిన బాలచంద్రుడు ఏకపాత్ర ప్రదర్శనకు అనేక నాటకాల లో ఏడుకొండలు ప్రతిభకు గుర్తింపుగా జాతీయ రంగస్థల పురస్కారం, స్వర్ణకమలంతో సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దగాడి మోహన రవిశంకర్, సినీ రచయిత గుర్రం జయరాం, బాపట్ల పద్య నాటక కళా సమితి అధ్యక్షుడు సోమరాజు శ్రీను, రంగస్థలం నటులు పాల్గొన్నారు.

ఏడు కొండలును సత్కరిస్తున్న నిర్వాహకులు

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - చీరాల : ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య సహకారంతో కావూరివారి పాలెంలో అపోలో మల్టీ స్పెక్ట్రా హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. టిడిపి మండల ఉపాధ్యక్షుడు మంచాల చినరామిరెడ్డి పర్యవేక్షణలో ఈ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 250 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No: 251/2024

భీమవరం రామాంజనేయులు ..వాది

యెదరి

పెరుమాళ్ళ జాన్‌సన్ దేవనాగభూషణం ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

పెరుమాళ్ళ జాన్‌సన్ దేవనాగభూషణం
తండ్రి సుబ్బయ్య, 5వ వార్డు,
ఓబులక్కపల్లి గ్రామం, పెద్దారవీడు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 23-01-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 23-01-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

దావా తేదీ : **23-01-2025** ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

సాయినగర్‌లో అధికారుల పర్యటన

ప్రజాశక్తి-వేటపాలెం : వేటపాలెం మండల పరిధిలోని సాయినగర్‌లో జిల్లా అధికారుల బృందం మంగళవారం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రౌండ్ వాటర్, మౌలిక సదుపాయాలు గురించి ఆరా తీశారు. అనంతరం డిపిఒ జె. ప్రభాకర్ రావు మాట్లాడుతూ సాయినగర్‌కు చెందిన ఇండ్ల స్వాతి నేషనల్ ఎస్‌సి,ఎస్‌టి కమిషన్‌కు సాయినగర్‌లో 263 మంది జనాభా ఉన్నారని, ఇసుక తవ్వకాలు, చుట్టూ రొయ్యల చెరువులు సాగు చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి తాగునీరు కలుషితం అయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో పర్యటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ఎస్ ఎఇ అనంత రాములు గిరిజన సంక్షేమ శాఖ డిఎస్‌టిడబ్ల్యు అండ్ ఇఒ ప్రకాశరావు, ఇఒపి ఆర్‌డి అన్నం శ్రీనివాసరావు ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నక్కల నాగరాజు, పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాసరావు, మాల్యాద్రి రావు పాల్గొన్నారు

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఇఒ మనోరంజని తెలిపారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఇఒ సందర్శించారు. ఈ సందర్భగా పాఠశాలకు మనబడి మన భవిష్యత్తు ద్వారా వచ్చిన డిజిటల్ టీవీని ఎంఇఒ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీస్‌రావు, ఎం. ఇందుమతి, ప్రసన్న లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE:BAPATLA.

I.P. No.20 /2024.

Between:
Tumma Babul Reddy,
S/o Brahma Reddy,
55years,Cooli,
R/o Jamedarpet,Near Old Mosque,
Bapatla Town .....Petitioner

V/s

Moditoka Salmon Raju, and 9 others
... Respondents.

R1) Moditoka Salmon Raju,S/o Israel, 46 years, Guravayapalem village, Narasaraopet (Md) Palnadu (Dist).
R2) Padarthi Naga Bhushanam. S/o Punnaiah,46 Years Cultivation, Kankatapalem, Bapatla (M).
R3) Konne Venkateswarlu.S/o kota-iah,63years, Cultivation,R/o Ramakrishnapuram, Bapatla town.
R4) Govindu Rama Devi,W/o Venkateswarlu,58years, House Maker,R/o Ramakrishnapuram, Bapatla town.
R5) OletiVenkateswaramma, W/o Venkata Reddy, 50 years,R/o Kavuru village of Cherukupalli(Md).
R6) Pulla Poleramma,W/o Mohan Reddy, 55 years, Reddypalem, Machilipatnam
R7. Charam Madhavi,W/o Satish Reddy, 25 years,R/o Sarada Colony, Vetap alem village, Bapatla district.
R8) Bolisetty Ramesh,S/o Koteswara Rao, 57years, Business Money Lander, and Finance Business, Patel Nagar, Bapatla Town.
R9) Koduri Raja Ravindra BabuS/o Venkateswamy,48years, Business and Money Lender, and Finance Business.

పై నెంబరు పిటీషనులో పి టీషనరు అయిన తుమ్మా బాబుల్ రెడ్డి, తండ్రి బ్రహ్మా రెడ్డి అయిన అతను రెస్పాండెంట్స్ అందరి దగ్గర అప్పులు తీసుకొనియున్నారు. ఆ అప్పులు తీర్చలేక పై కోర్టు యందు డేటార్ ఐపి అనగా దివాలా పిటిషన్ దాఖలు చేసుకుని యున్నారు. ఇంకా ఎవరైనా తుమ్మా బాబుల్ రెడ్డికి అప్పులు ఇచ్చిన ఎడల శ్రీ కోర్టు వారి ఎదుట ది.30-01-2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని, ప్లీడరు గారు ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల పిటిషనరు కోరిన విధముగా శ్రీ కోర్టు వారు తీర్మానం చేసేదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేదీ : **30-01-2025.**

ఇట్లు
నంబూరి నరసింహారావు,
L.V. బ్రహ్మం,
అడ్వకేట్లు, బాపట్ల

కలెక్టర్ ఫొటోతో సందేశాలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. కలెక్టర్ గుర్తింపును దుర్వినియోగం చేస్తూ 94724297132 నెంబర్ నుండి కొందరికి మెసేజ్‌లు వెళ్లాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నెంబర్లతో ఎలాంటి సమాచారం వచ్చినా తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ కోరారు.

ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పేందుకు కమ్యూనిస్టులు కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసి ఆయన ద్వారా ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్, డబ్ల్యూ టిఒ అంతర్జాతీయ సంస్థలకు ప్రయోజనం చేకూర్చిన విషయాన్ని మరువరాదన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి అంతర్జాతీయ పెట్టుబడిదారులను ప్రోత్సహించడంతో పాటు, ఆర్‌ఎస్ఎస్ ముసుగులో మత విద్వేషాలు రెచ్చగొట్టి ఒకే భాష, ఒకే దేశం, ఒకే మతం నినాదంతో ప్రజా స్వేచ్ఛను కాలరాస్తున్నట్లు ఆరోపించారు. అటు రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థను, రక్షణ వ్యవస్థను, ఎన్నికల ప్రక్రియను, రాష్ట్రపతి నియామకం,గవర్నర్ల ఎంపిక తదితర అన్ని అంశాల్లోనూ ఆర్‌ఎస్ఎస్ జోక్యం చేసుకునేందుకు ప్రభుత్వం దోహదపడుతోందన్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం, కార్మికుల హక్కుల కోసం, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యా హక్కుల కోసం, పౌర హక్కుల కోసం పోరాటాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రజా పోరాటాలను సైతం అపహాస్యం చేస్తూ నిరంకుశంగా అణిచివేతకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమాలు చేయాల్సిన స్థితి ఏర్పడటం దురదష్టకరమన్నారు. ఈ నియంతత్వ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతం సోవియట్ యూనియన్‌కే పరిమితం కాదని, ప్రపంచవ్యాప్తంగా అమలు చేయవచ్చని లెనిన్ నిరూపించినట్లు పేర్కొన్నారు. పెట్టుబడిదారీ విధానాన్ని, సామ్రాజ్యవాదాన్ని ఎలా అర్థం చేసుకోవాలనేది వివరణాత్మకంగా చెప్పాడని, పెట్టుబడిదారీ వ్యవస్థను పెట్టుబడిదారులే నాశనం చేస్తారని రష్యాలో రుజువైందన్నారు. సామ్రాజ్యవాదం నిరంతరం యుద్ధాలను కోరుకుంటుందని లెనిన్ ఆనాడే తెలియజేశారన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకునేందుకు ఐక్య ఉద్యమాలే మార్గమన్నారు. తొలుత లెనిన్ చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్ధయ్య పూలమాలలు వేసి.. నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ: ఆంధ్ర ప్రదేశ్

శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానము

మిట్టపాలెం (గ్రామం), కోవిలంపాడు పోస్ట్, సి.యస్.పురం(మం), ప్రకాశం జిల్లా.

టెండర్ నోటీసు నెం:**2024-2025,** తేది.**21-01-2025**

ప్రకాశం జిల్లా, సి.యస్.పురం మండలం, కోవిలంపాడు పోస్ట్, మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానములో తేది.20-02-2025 నుండి తేది.26-02-2025 వరకు జరగబోవు శ్రీ స్వామివారి 67వ మహాశివరాత్రి మహోత్సవములకు ఈ క్రింది పేర్కొనబడిన ఐటములు సప్లై చేయుటకు సీల్డ్ టెండర్లు కోరడమైనది.

1. ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ, మైకులు ఏర్పాటు చేయుటకు.
2. గుడ్డ పందిర్లు, షామియానాలు, హైరర్స్ సామానులు, స్టీలు బల్లలు, నీళ్ల డ్రమ్ములు వగైరాలు సప్లై చేయుటకు.
3. బ్రహ్మోత్సవముల సందర్భంగా పుష్పములు సరఫరా, కళ్యాణం కొరకు స్టేజి ఏర్పాటు, గర్భగుడి అలంకరణ..
4.సున్నపు పూతలు వేయుట (మెటీరియల్ & లేబర్ చార్జీలు)
5. పెయింటింగ్ మరియు కలరింగ్ (మెటీరియల్ & లేబర్ చార్జీలు)
6. భక్తుల సౌకర్యార్థం ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయుటకు,
7. పార్కింగ్ ప్లేస్ క్లియరెన్స్, జంగిల్ క్లియరెన్స్ మరియు వివిధ మరమత్తుల నిమిత్తం (మైనర్ వర్క్స్)
8.ఎస్.యం.ఆర్ & సానిటేషన్ సిబ్బందిని సరఫరా చేయుట.
9.ఫోటోలు, వీడియో తీయుట మరియు ఆల్బమ్ తయారు చేయుట

సీల్డు టెండరు ఫామ్సను తేది.27-01-2025 న అనగా సోమవారం మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించి, అదేరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యనిర్వహణాధికారి వారిచే సీల్డు టెండర్లు తెరవబడును. దేవస్థానం కార్యాలయం పనిచేయు వేళలలో రూ.500/-చెల్లించి సీల్డు టెండరు ఫామ్స ను పొందగలరు. పూర్తిచేసిన సీల్డు టెండరు ఫామ్స ను తేది.27-01-2025 సోమవారం మధ్యాహ్నం 12.00 గంటల లోపల 1వ ఐటమ్ నుండి 2వ ఐటమ్ వరకు రూ 25000/- 3వ ఐటమ్ నుండి 9వ ఐటమ్ వరకు రూ 5000/- చొప్పున నగదు లేదా దేవస్థానం పేరు మీద డి.డి. తో జతపరిచి దేవస్థానం కార్యాలయం నందు ఇవ్వవలెను. ఐటము 1,2 లను కోడ్ చేయువారు షాప్ పేరుతో అకౌంటు ఉండవలెను. మరిన్ని వివరములకు దేవస్థానము కార్యాలయములో సంప్రదించి తెలుసుకొనగలరు.

ప్రకాశం జిల్లా, సి.యస్.పురం మండలం, కోవిలంపాడు పోస్ట్, మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానములో ఈ క్రింది పేర్కొనబడిన ఐటెములు తేది : 01-02-2025 నుండి తేది : 31-01-2026 వరకు అనగా ఒక సంవత్సరం కాలమునకు లీజు హక్కులకు సీల్డుటెండరు కం బహిరంగ పాటలు తేది : 27-01-2025 సోమవారం ఉదయం 10.00 గం.లకు సదరు దేవస్థానము వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో కార్యనిర్వహణాధికారి వారిచే పాటలు నిర్వహించబడును. మిగిలిన వేలంపాట షరతులు కార్యనిర్వహణాధికారి కార్యాలయములో అడిగి తెలుసుకొనవచ్చును. లేదా పాట సమయములో చదివి వినిపించబడును.

వ.నెం.	ఐటెము పేరు	డిపాజిట్
1	గ్యాస్ పొయ్యిలు అద్దెకు ఇచ్చుకొను లైసెన్సు హక్కు	రూ.1,00,000/-
2	ఫలహారశాల నడుపుకొను హక్కు	రూ.1,00,000/-
3	క్యాసెట్లు సి.డి.లు అమ్ముకొను హక్కు	రూ.5,000/-
4	గోరింటాకు పెట్టుకొను హక్కు రూ.5,000/-	
శ్రీ స్వామి వారి సేవలో	**మిట్టపాలెం**	**శ్రీ స్వామి వారి సేవలో**
వ్యవస్థాపక ధర్మకర్త	**తేది:21-01-2025**	**కార్యనిర్వహణాధికారి**

ఇరువర్గాలను చెదరగొడుతున్న పోలీసులు

స్థలం వివాదంలో ఘర్షణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఓ స్థలం విషయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఆ ప్రాంత ప్రజల మధ్య వివాదం చెలరేగింది. వివాదం కాస్తా ఘర్షణకు దారి తీసింది. ఎస్ఐ బి.మహేంద్ర సిబ్బందితో అక్కడికి చేరుకొని ఇరువర్గాలతో మాట్లాడుతున్న సమయంలో ఒక యువకుడు వచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర పోలీసులు డబ్బులు తీసుకున్నారని ఒక్కసారిగా పెద్ద పెద్దగా అరిచాడు. పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేసి ఆ యువకుడుని అక్కడ నుంచి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అప్పటికే భారీగా జనం చేరడంతో పోలీసులు ఇరువర్గాల వారిని బయటకు పంపించారు. అనంతరం సిఐ సిహెచ్ హజరత్తయ్య అధికారులతో సమావేశమై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఇరు వర్గాలతో మాట్లాడి సమస్యను పరిష్కారమయ్యే విధంగా తీవ్రంగా అధికార యంత్రాంగం ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం కనిపించలేదు. అక్కడ స్థలం కొనుగోలు చేసిన మహిళలకు ఆ ప్రాంతంలో ముస్లింల మధ్య తీవ్రంగా ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటుంది. పరిష్కారం చేయాల్సిన అధికారులు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో నిమ్మకుండిపోయారు. రెవెన్యూ, పోలీస్ అధికార యంత్రాంగం ఒక చోట చేర్చి వారితో మాట్లాడినప్పటికీ పరిష్కారం కాకపోవటం చర్చకు తావిస్తోంది.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-కొండపి

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొండేపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ.కుమార్ మాట్లాడారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయిలో ఈనెల 23న జరిగే పోటీలను పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మురళి, ఎంపీడీవో రామాంజనేయులు, ఎంఈవో సురేఖ, రామారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కట్టెల ట్రాక్టర్ డోరు తగిలి ప్రమాదం

మృతి చెందిన చిరంజీవి, దుర్గారావు

ప్రజాశక్తి-కొండపి

కట్టెల ట్రాక్టర్ డోరు తగలడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన కొండపిలోని మద్దులూరు రోడ్డులో జేఎల్ కోల్డ్ స్టోరేజ్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అద్దంకి మండలం శంకరాపురం గ్రామానికి చెందిన చిరంజీవి, అమీన్, దుర్గారావు అనే ముగ్గురు వ్యక్తులు మంగళవారం తన స్వగ్రామం నుంచి ద్విచక్రవాహనంపై జరుగుమల్లి మండలం కామేపల్లి పోలేరమ్మ తల్లి గుడి వద్దకు వచ్చి మద్యం త్రాగకుండా ఉండటనికి కంకణాలు కట్టించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ నుంచి ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయాణంలో కొండపిలోని మద్దులూరు రోడ్డులో జెఎల్ కోల్డ్ స్టోరేజీ సమీపంలోకి దగ్గర వచ్చారు. అటువైపు నుంచి కొండపి మండలం మూగచింతల గ్రామానికి చెందిన కట్టెల ట్రాక్టర్ ముప్పవరం గ్రామంలో ఓ బ్యారన్ దగ్గర కట్టెలు పడవేయడానికి బయలు దేరి వస్తున్నారు. ఈ క్రమంలో జెఎల్ కోల్డ్ స్టోరేజి సమీపంలోకి రాగానే ట్రాక్టర్ డోరు తగిలి కింద పడ్డారు. అక్కడకిఅక్కడే చిరంజీవి (40) మృతి చెందాడు. అటువైపు వెలుతున్న వాహనదారులు వెంటనే 108కి సమాచారం అందించడంతో దుర్గారావు, అమీన్‌ను 108లో కొండపిలో సిహెచ్‌సి వైద్యశాలకు తరలించారు. చికిత్స చేస్తుండగా దుర్గారావు (35) మృతి చెందాడు. అమీన్ పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. వెంటనే కొండపి ఎస్ఐ ప్రేమకుమార్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

లైన్‌మెన్ నిర్లక్ష్యంపై కుటుంబ సభ్యుల ఆగ్రహం

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి -కనిగిరి

విద్యుత్ శాఖ లైన్‌మెన్ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలికొన్నది. విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం కనిగిరి మండలంలోని వంగపాడు ఎర్రంవారిపల్లి మధ్యలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. గురువాజిపేట విద్యుత్ శాఖ లైనమెన్ మహేశ్వర్ రెడ్డి విద్యుత్ మరమ్మతులు చేయించేందుకు గురువాజిపేట ఎస్సీ కాలనీకి చెందిన కుమ్మరి కుంట చిట్టిబాబు కుమారుడు దేవరాజు (20) అనే యువకుడిని తీసుకెళ్లాడు. యువకుడు విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతులు చేసే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై కింద పడ్డాడు. స్పృహ కోల్పోయిన యువకుడిని స్థానికులు కనిగిరిలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి కుటుంబ సభ్యులు ప్రైవేటు వైద్యశాల వద్దకు చేరుకొని బోరున విలపించారు. విద్యుత్ లైన్‌మెన్ ఎల్‌సి తీసుకోకుండా నిర్లక్ష్యంగా స్తంభాన్ని ఎక్కించడం వల్లే నిండు ప్రాణాలు పోయాయని విలపించారు. లైన్‌మెన్ నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతుడు దేవరాజు కావలిలో డిగ్రీ చదువుతూ సంక్రాంతి సెలవులకు స్వగ్రామం గురువాజిపేట ఎస్సీ కాలనీకి వచ్చాడు. సెలవులు ముగిసి కళాశాలకు వెళ్లాల్సిన తరుణంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందడం, అందులోనూ ఒక్కడే కుమారుడు కావడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని కోలలపూడి గ్రామంలో చోటుచేసుకుంది. మార్టూరు ఏఎస్ ఐ షేక్ మహబూబ్ బాషా కథనం మేరకు.. కోలలపూడి ఎస్సీ కాలనీకి చెందిన కొమ్మాలపాటి సూర్య (23) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సూర్య తండ్రి దేవునిదయ సింగరాయకొండ సమీపంలోని కలికివాయ గ్రామంలో పచ్చాకు పనుల నిమిత్తం భార్యతో సహా వెళ్లి ఉన్నాడు. ఈ క్రమంలో తాతయ్య వద్ద ఉంటున్న సూర్య ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడటంతో గమనించిన స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు యువకుడి మృతిపై దర్యాప్తు చేస్తున్నారు. కేసు నమోదు చేసిన ఏఎస్ఐ మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించి మతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

పొగాకు బ్యారెన్ దగ్ధం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో బ్యారన్ దగ్ధం అయ్యి సుమారు రూ.3లక్షలు ఆస్తి నష్టం అయినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన రావెళ్ల చెంచురామయ్య బ్యారన్‌లో క్యూరింగ్‌లో ఉన్న కర్ర జారి మొద్దు కొట్టంపై పడడంతో మంటలు జలరేగాయి. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. బ్యారన్‌లో క్యూరింగ్‌లో ఉన్న 1350 కర్ర పూర్తి స్థాయిలో టైర్లు కాలిపోయాయి. దానిని ఆనుకొని ఉన్న ఆరికట్ల వెంకటసుబ్బయ్య బ్యారన్‌లో కూడా పొగ రావడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బంది ప్రమాదం బారి నుంచి తప్పించారు. అప్పటికే 15 టైర్లు కమిలిపోయినట్లు స్థానికులు తెలిపారు.

పెద్దమ్మ మందలించిందని..

బయటికొచ్చిన చిన్నారులు

తండ్రికి అప్పగించిన పోలీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

పెద్దమ్మ మందలించిందని ఇంటి నుంచి బయటకు వచ్చిన ఇద్దరు చిన్నారులను సోషల్ మీడియా ద్వారా వివరాలు సేకరించి ఓ వ్యక్తి క్షేమంగా వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చాడు. శింగరాయకొండ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శింగరాయకొండలోని వడ్డెపాలేనికి చెందిన గుంజి కృష్ణ అనే వ్యక్తి తన ఇద్దరు కుమార్తెలు పద్మశ్రీ, లక్ష్మీలను నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెంలోని వారి పెద్దమ్మ దగ్గర వదిలి చెన్నై బేల్దారి పనులకు వెళ్లాడు. ఇద్దరు చిన్నారులను పెద్దమ్మ మందలించిందని సోమవారం బయటకు వచ్చి నెల్లూరు తిరుగుతుండగా ఎస్కే షాహుల్ అనే వ్యక్తి అనుమానించి వివరాల తెలుసుకున్నారు. చిన్నారులు తమది శింగరాయకొండ అని చెప్పడంతో సోషల్ మీడియాలో శింగరాయకొండలోని తనకు తెలిసిన స్నేహితులకు సమాచారం ఇచ్చారు. వారు స్థానిక పోలీసుల సహకారంతో చెన్నైలో ఉన్న చిన్నారుల తండ్రి గుంజికృష్ణకు విషయం చెప్పారు. దీంతో గుంజి కృష్ణ వెంటనే చెన్నై నుంచి బయలుదేరి బుచ్చిరెడ్డిపాలెం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తన ఇద్దరు కుమార్తెలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్పందించిన షాహుల్‌కు, పోలీసులకు చిన్నారుల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. త్రిపురాంతకం మండలంలోని ఒడ్డుపాలెం గ్రామంలోని రామాలయం సమీపంలో నిర్వహిస్తున్న కూల్‌డ్రింక్ షాప్‌లో మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లి పొలాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.19,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ చౌడయ్య మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

పాకల సముద్ర తీరంలో నిఘా

మంత్రి స్వామి ఆదేశాలతో బీచ్‌లోకి పర్యాటకు అనుమతించని పోలీసులు

పర్యాటకులు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరం వద్ద మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశాలతో అధికారులు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. బీచ్‌లోకి పర్యాటకులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నారు. ఈ నెల 16వ తేదీన బీచ్‌కు సరదాగా వచ్చి నలుగురు మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి పాకల బీచ్‌లోకి ఎవరినీ అనుమతించడం లేదు. సముద్ర తీరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు మంత్రి స్వామి పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికి ఆరు రోజుల నుంచి సముద్రంలోకి పర్యటకులను ఎవరినీ వెళ్లనివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. సముద్రంలో పరిస్థితి బాగాలేదని అక్కడికి వెళితే ప్రమాదాలు జరుగుతాయని వివరించి చెబుతున్నారు. అటు రామాయపట్నం మెరైన్ పోలీసులు శింగరాయకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది సముద్రం వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రజలకు వివరిస్తున్నారు. అయితే మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాత్రం పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో పాటు సర్పంచి సైకం చంద్రశేఖర్‌తో నిత్యం మాట్లాడుతూ సముద్రం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో ఆరు మైకులను ఏర్పాటు చేసి మెరైన్ పోలీసులు ద్వారా ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. అధికారుల సహకారంతో సముద్రం ఒడ్డున పోలీసు నిఘా కోసం ఓ రూమును ఏర్పాటు చేయడానికి పంచాయతీరాజ్ ఏఈ కోటా శ్రీహరి ఆధ్వర్యంలో సర్పంచి సైకం చంద్రశేఖర్ పనులు మొదలుపెట్టారు.

రైతులతో దురుసుగా మాట్లాడటం తగదు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రైతులతో పోలీసులు దురుసుగా వ్యవహరించడం తగదని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జయంతిబాబు, కౌలు రైతు సంఘం నాయకులు టి.శ్రీకాంత్‌లు అన్నారు. మంగళవారం నాగులుప్పలపాడు ఎస్ఐ బి.శ్రీకాంత్ రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా కూలీలను తరలిస్తున్న ట్రాక్టరును స్టేషన్ తరలించారు. పోలీసులు తమపై దురుసుగా ప్రవర్తించారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతుల సమస్యలను తెలిపేందుకు మంగళవారం రైతుసంఘం నాయకులు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఎస్ఐ బి.శ్రీకాంత్‌కు రైతులు పడే కష్టాలను వివరించారు. ప్రస్తుతం పొలం పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, కూలీలను ట్రాక్టరుపై మాత్రమే పొలంలోకి తీసుకు వెళ్ళవలసి ఉందన్నారు. కూలీల పట్ల మాకూ భాధ్యత ఉంటుందని రైతులు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోలీసులు ప్రవర్తించడం సరైన పద్ధతి కాదన్నారు. ఆ సమయంలో నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావుకు కూడా రైతులు తమకష్టాలను వివరించారు.

డీఎస్పీతో మాట్లాడుతున్న రైతులు

నీహారికను అభినందిస్తున్న వాతావరణ శాఖ అధికారులు

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి-బాపట్ల

భారత వాతావరణ శాఖను ఏర్పాటు చేసి150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా ఒలంపియాడ్ ఆన్‌లైన్ ద్వారా ఇటీవల జనరల్ నాలెడ్జ్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న నీహారిక రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ వి. శ్రీనివాస రఘురాం తెలిపారు. రెండో ర్యాంకు సాధించిన నిహారిక కు భారత వాతావరణ శాఖ డైరెక్టర్ మత్యుంజయ మహా పాత్రో జ్ఞాపికకు అందజేసి సత్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిహారికను బాపట్ల వాతావరణ శాఖ శాస్త్రవేత్తలు జె. పద్రక్, ఎం.రమేష్ బాబు, బి. ప్రసాద్, గుప్తేష్ , ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

23న ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - రేపల్లె

పిడిఎఫ్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు ఆత్మీయ సమావేశం ఈనెల 23న నిర్వహిస్తున్నట్లు సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి.సుబ్రమణ్యం మంగళవారం తెలిపారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం సాయంత్రం 5 గంటలకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చిలో నిర్వహిస్తున్న కష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కార్మిక-ఉద్యోగ-ఉపాధ్యాయ-కర్షక ప్రజసంఘాలు బలపర్చిన అభ్యర్థిగా కెఎస్.లక్ష్మణరావు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో లక్ష్మణరావు పాల్గొంటారని తెలిపారు. రేపల్లె ప్రాంతంలోని కార్మికులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు, సచివాలయ ఉద్యోగులు, ఇతర కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, ప్రైవేట్ స్కూల్ టీచర్స్, నిరుద్యోగ యువతీ, యువకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

24న ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - చీరాల

చేనేతల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 24న చీరాల, బాపట్ల ఏడీ కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దె హేమ సుందర్ రావు , ఎర్రం రాధ, చేతి వృత్తుల సమన్వయ కమిటీ జిల్లా కార్యదర్శి పి. కొండయ్య కోరారు. చీరాల, మంగళగిరి ప్రాంతాల్లో మాస్టర్ వీవర్ల వద్ద పెద్ద ఎత్తున నేత నిల్వలు పేరుకుపోయినట్లు తెలిపారు. మజూరీలు తక్కువైన నేపథ్యంలో పని లేకపోవడంతో చేనేత కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. చేనేతలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తామని ఇచ్చిన వాగ్దానం అమలు కాలేదన్నారు. సహకార సంఘాలకు ఇవ్వాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. చేనేత రంగంపై జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలన్నారు. ఈ ధర్నాలో చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

15 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి -అద్దంకి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు అరబిందో ఫార్మా, ,ఇలాగిరి సొల్యూషన్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. జాబ్ మేళాకు మొత్తం 60 మంది హాజరు కాగా అందులో 15 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి పి. ప్రణయ్ , కళాశాల ప్రిన్సిపల్ లాజరేస్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాజారావు మాట్లాడుతూ నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాలు మరియు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్ ,సీనియర్ లెక్చరర్ డిఆర్ .రాజకుమార్ , స్కిల్‌హబ్ కో ఆర్డినేటర్ గోపినాథ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- క్రీడల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలి
- ఖోఖో కోచింగ్ క్యాంపు సందర్శన
- శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి- పంగులూరు

రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అండగా నిలుస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 14 వరకూ నిర్వహిస్తున్న 38వ జాతీయ క్రీడాపోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు క్రీడాకారులు సత్తాచాటాలని ఆయన ఆకాంక్షించారు. పంగులూరులోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో నిర్వహించిన 38వ జాతీయ ఖోఖో కోచింగ్ క్యాంపును రవినాయుడు మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 38వ జాతీయస్థాయి పోటీల్లో ఏపీ తరపున ప్రాతినిధ్యం వహించనున్న ఖోఖో క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. అనంతరం రవినాయుడు క్రీడాకారులతో మాట్లాడారు. జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం నూతన స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో స్పోర్ట్స్ కోటాను 2 శాతం నుంచి 3శాతానికి పెంచినట్లు తెలిపారు. క్రీడాప్రోత్సాహకాలను భారీగా పెంచినట్లు తెలిపారు. ఏపీ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. క్రీడాకారుల భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను విస్తరింప జేయాల్సిన బాధ్యత క్రీడాకారులపైనే ఉందన్నారు. ప్రకాశం జిల్లా ఖోఖో క్రీడకు పెట్టింది పేరని, జిల్లా నుంచి మరింతమంది ఇంటర్నేషనల్ క్రీడాకారులు తయారు కావాలని ఆయన కోరారు. అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా విద్యాశాఖమంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉంటూ క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. క్రీడలఅభివృద్ధికి శాప్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఖోఖో క్రీడాకారులు రాణి స్తున్నారని, ప్రకాశం జిల్లాలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఖోఖో అకాడమీని నెలకోల్పాలని విజ్ఞప్తి చేశారు. తొలుత డిఎస్ఎ అధికారులు, స్థానిక ముఖ్య నాయకులతో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు జిల్లాలోని క్రీడల అభివద్ధిపై చర్చించారు. జిల్లాలో జరుగుతున్న క్రీడాభివద్ధి పనులు, మౌలిక సదుపాయాలు, క్రీడా భవన నిర్మాణాల శంకుస్థాపనలు, మరమ్మతులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. స్పోర్ట్స్ బిల్డింగుల మరమ్మతుల నిర్వహణకు సంబంధించి శాప్ ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలను రూపొందించి ,జిల్లా కలెక్టరుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. క్రీడా ప్రాజెక్టులకు సంబంధించి ఖేలో ఇండియా ప్రమాణాలకు అనుగుణంగా డిపిఆర్‌లు సిద్ధం చేసి జిల్లా కలెక్టరుకు నివేదికలు సమర్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఖోఖో రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామి రెడ్డి, టిడిపి నాయకుడు, డెయిరీ మాజీ ఛైర్మన్ బాలిన రామ సుబ్బారావు, మాజీ జడ్‌పిటిసి కరి వెంకట సుబ్బారావు, స్థానిక నాయకులు, క్రీడాకారులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రవినాయుడు

ఖోఖో క్రీడాకారుడికి అభినందనలు

ఈనెల 19న ఢిల్లీలో నిర్వహించిన ఖోఖో వరల్డ్ కప్ చాంపియషిప్ విజేతగా నిలిచిన భారతజట్టులో ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించిన ఖోఖో క్రీడాకారుడు పి.శివారెడ్డిని శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందించారు. ఖోఖో భారతజట్టులో ప్రకాశం జిల్లాకు చెందిన శివారెడ్డి రాణించడం గర్వించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు.

రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం కావు

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందిమళ్ల రామకోటేశ్వరరావు

ప్రజాశక్తి- ఇంకొల్లు

భూ సమస్యలు, సర్వే సమస్యలు గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా పూర్తిగా పరిష్కారం కావని, అది కేవలం కాలయాపన కార్యక్రమేనని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరరావు తెలిపారు. స్థానిక యుటిఎఫ్ కార్యాల యంలో రైతు కమిటీ మండల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు బాచిన కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వమే సష్టించిన భూసమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సభ ద్వారా భూ సమస్యలు, సర్వే సమస్యలకు పూర్తిగా పరిష్కారం దొరకదని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో భూ కంప్యూరణ, రీ సర్వే నిర్వహించి పలు తప్పులు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను పరిష్కరించడానికి ప్రభుత్వ అధికారులు గతంలో రైతుల వద్ద ఉన్న ల్యాండ్ టైటిల్ పాస్ పుస్తకాలు మరియు రెవెన్యూ మ్యాపులు రికార్డులు ఆధారంగా క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి రైతులు ఎవరి భూమిలో వారు ఉన్నారో లేదో పరిశీలించారు. తద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి మార్గం ఆలోచించాలన్నారు. భూ సర్వే కోసం రైతులు చలానా కట్టే పనిలేదని అర్జీ పెట్టుకుంటే ఉచితంగా సర్వే చేయాలని కలెక్టర్ ఇచ్చిన హామీని క్షేత్రస్థాయిలో కింది అధికారులు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభ దిశలో ఉందని, దాని కాపాడుకోవడానికి రైతు సంఘాలతో పాటు రైతులు కూడా ముందుకు రావాలన్నారు. ఈ సమావేశంలో ఎర్రం గోవిందరెడ్డి, బండి సాంబయ్య, అన్నం ఆదెయ్య, ముప్పరాజు శ్రీను, కొల్లూరి హనుమంతరావు, కౌలు రైతు సంఘం నాయకులు భానుప్రసాద్, ఎం. సుబ్బారావు, ఇంటూరి సుబ్బారావు, మాదాల అంజయ్య, చిలుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు

మాట్లాడుతున్న రామకోటేశ్వరరావు

మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనర్ ఏలూరి నరేంద్ర

'సెయింట్ ఆన్స్'లో వర్క్‌షాపు

ప్రజాశక్తి - వేటపాలెం

భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దేనని సాఫ్ట్‌వేర్ ఐబిఎం సంస్థ మాస్టర్ ట్రైనర్ ఏలూరి నరేంద్ర తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో డేటా అనలటిక్స్ యూజింగ్ పవర్ బిఐ అనే అంశంపై కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ ఎమర్జింగ్ విభాగాలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ పై మంగళవారం వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.జగదీష్ బాబు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ఎపీఎస్ఎస్డిసి, ఐబిఎం, ఎడ్యునెట్ ఫౌండేషన్ సంస్థల సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. అప్లికేషన్స్ డిజైన్స్ చేసుకోవడానికి గ్రాఫికల్ ఫామ్ లో ఫలితాలను చూపించడానికి డేటా అనలిటిక్స్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత పెరుగుతుందని తెలిపారు. మిషన్ లెర్నింగ్‌తో యంత్రాలను స్మార్ట్‌గా మారుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌ఇ విభాగాధిపతి డాక్టర్ పి.హరిణి, ఎఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ సి .హరికిషన్, ఐఒటి విభాగాధిపతి డాక్టర్ ఎస్.ఇంద్రనీల్, డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.సుబ్బారావు, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డాక్టర్. రమేష్, ఎపి ఎస్ఎస్డిసి కోఆర్డినేటర్ ఉమామహేశ్వరరావు, ఏపీ ఎస్ఎస్‌డిసి స్పాక్ డాక్టర్ ఎ. తిరుపతయ్య, వివిధ విభాగాల అధ్యాపకులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని జేసీకి వినతి

ప్రజాశక్తి-బాపట్ల

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ.1300 కోట్ల ఆర్థిక బకాయిలు విడుదల చేసి చెల్లించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇంకా రూ.20 వేల కోట్లపైగా ఆర్థిక బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 12 వ వేతన సవరణ కమిటీ వేసి వెంటనే అమలు జరపాలన్నారు. 2004 సెప్టెంబరు కుముందు నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పింఛను విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వినయ్ కుమార్, కోశాధికారి మచ్చ వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శి మద్దాల సురేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు తడవర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

జేసీకి వినతి పత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

పిఎం అవార్డ్స్‌కు వివరాలు నమోదు చేయాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రధాన మంత్రి అవార్డ్స్ కోసం తగిన ప్రతిపాదనలతో వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన వివరాలపై మంగళవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022 ఏప్రిల్ నెల నుంచి 2024 డిసెంబర్ నెలాఖరు వరకు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన వివరాలతో సమగ్ర నివేదికలను రూపొందించాలని అధికారులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. పిఎం అవార్డుల కోసం మొత్తం మూడు కేటగిరీలలో 14 అంశాలకు సంబంధించిన వివరాలను సంబంధిత సైట్ లో నమోదు చేయాల్సి ఉందన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

హర్ ఘర్ జల్ యోజన, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పిఎం విశ్వకర్మ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పిఎం స్వానిధి, సక్షం అంగన్వాడి, పోషణ్ అభియాన్, ప్రధానమంత్రి మాతృవందన యోజన, పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన, మిషన్ ఇంద్రధనస్సు, రైతులు, మత్స్యకారులు, పశుపోషకులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకం అమలు చేస్తున్న వివరాలను కేంద్ర ప్రభుత్వానికి సవివరంగా తెలియ చేయాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా యాస్పిరేషనల్ బ్లాక్ అభివృద్ధిలో యర్రగొండపాలెం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులను, వినూత్న కార్యక్రమాల కింద జిల్లాలో అమలు చేస్తున్న బంగారు బాల్యం, మార్గదర్శిని కార్యక్రమాలను కూడా సమగ్రంగా నివేదించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో సిపిఓ డి.వెంకటేశ్వర్లు, డిఎం,హెచ్ఓ డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, డి సి హెచ్ ఎస్ సూరిబాబు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, జిల్లా మత్స్య శాఖ అధికారి ఏ. చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా పశు సంవర్ధక అధికారి బేబీ రాణి, జిల్లా విద్యాధికారి ఏ.కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ హేనా సుజన్, ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, విపత్తుల నిర్వహణ విభాగ డిపిఎం మాధురి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్‌గా ప్రసన్నరాజు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్‌సి విభాగం ఛైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నం ప్రసన్నరాజు నియమితులయ్యారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మన్నం ప్రసన్న రాజుకు డిసిసి అధ్యక్షులు షేక్ సైదా, కాంగ్రెస్ ఎస్‌సి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉద్దండి మల్లికార్జునరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్నం ప్రసన్నరాజు కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడని, క్రమశిక్షణ గల సైనికుడని, రెడ్ క్రాస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. జిల్లాలో దళితుల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి ముందుండి పని చేశారని, గత 10 ఏళ్ళుగా తాను ఎస్‌సి విభాగం ఛైర్మన్ కావాలని ఆకాంక్షతో ఉన్నారన్నారు. ప్రసన్నరాజు నాయకత్వంలో జిల్లాలో దళిత, బడుగు, బలహీన వర్గాలలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మన్నం ప్రసన్నరాజు మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ ఛైర్మన్ డాక్టర్ చిలక అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, ఎస్‌సి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉద్దండి మల్లికార్జునరావుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించి జిల్లాలో పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మన్నం ప్రసన్నరాజును షేక్ సైదా, ఉద్దండి మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.

మన్నం ప్రసన్నరాజును సత్కరిస్తున్న షేక్ సైదా

అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

గృహనిర్మాణ పథకాలపై ఎంపీ మాగుంట సమీక్ష

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్: గృహ నిర్మాణ పథకాలపై గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంట్ కమిటీ ఛైర్మన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి చండీఘర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేంద్ర పాలిత ప్రాంతం చండీఘర్ స్మార్ట్ సిటీలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. చండీఘర్ పట్టణ పరిపాలన, మున్సిపాలిటీ, టౌన్ ప్లానింగ్, గృహ - పట్టణ వ్యవహారాల శాఖ, ప్లానింగ్ శాఖ, ఆర్థిక శాఖ, ఎన్‌బిసిసి, హడ్కో, సిపిడబ్ల్యుడి, పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో స్మార్ట్ సిటీస్, అమృత్, స్వచ్ఛ్ భారత్ మిషన్లు, పలు కేంద్ర పథకాల పనితీరు, మున్సిపల్ శాఖల సామర్థ్యం పెంపుదల, శిక్షణ, నిధుల వనరులు, అర్బన్ పట్టణాలలో నివాస నాణ్యత పెంపుదల అంశాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అధికారులు కోరిన అన్ని సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చారు. చర్చలలో పాల్గొన్న ప్రతినిధులు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని సన్మానించారు.

జీవాలకు మందులు వేస్తున్న సిబ్బంది

పాదర్తిలో పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం గ్రామంలో పాదర్తి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రోవగుంట సహాయ సంచాలకులు డాక్టర్ బసవ శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్య శిబిరంలో సాధారణ వైద్య సేవలు, గర్భకోశ వ్యాధులు నిర్ధారణ చికిత్స, చూడి పరీక్షలు, గొంతు వాపు వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణకు మందులు తాగించుట, గొర్రెలలో బొబ్బ వ్యాధి నిరోధక టీకాలు, తదితర వంటి వ్యాధులకు చికిత్స చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం పశువైద్యాధికారి టి.అనుష, అల్లూరు పశువైద్యాధికారి వి.శోభ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యలో బెల్టు షాపు తొలగించండి

మండల సమావేశంలో పొందూరు ఎంపిటిసీ

ప్రజాశక్తి-టంగుటూరు

పొందూరు సచివాలయం పరిధిలోని బెల్టు షాపు వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బెల్టు షాపు తొలగించాలని పొందూరు ఎంపిటీసీ పమిడి నాగేశ్వరరావు కోరారు. టంగుటూరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పొందూరు ఎంపిటీసీ నాగేశ్వరరావు మాట్లాడుతూ పొందూరు సెంటరులో ఉన్న బెల్టు షాపు వల్ల మందుబాబులతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మందుబాబులు దుకాణం పక్కనే ఇళ్ల ముందు మందు తాగుతుండటంతో పాఠశాలకు వెళ్లే చిన్నారులు, సెంటర్‌కు వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలోకి సైడు కాలువ నీరు వస్తుందని అధికారులు పట్టించుకొని రాకుండా చర్యలు చేపట్టాలని ఎంపిటిసీ అధికారులను కోరారు. అంతర్గత రోడ్లు, సైడు కాలువల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పీఆర్ ఏఈ కోటా శ్రీహరి చెపుతుండగా ఎక్కడెక్కడ పనులు జరుగుతున్నాయో తెలపాలని టంగుటూరు వైస్ ఎంపిపి-2 రావెళ్ల ప్రదీప్ నిలదీశారు. గతంలో జరిగిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా ఇప్పుడు చేసిన పనులకు బిల్లులు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. కాటిల్ షెడ్లు, ఫారంపాండ్స్, కుంటలు పూడిక తీత పనులు జరుగుతున్నాయని ఏపీవో సుభాషిణి తెలిపారు. ప్రతి గ్రామంలో పశువులకు ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నామని పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి ధనలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేవీ రామ సుబ్బారావు, టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత, తూర్పునాయుడుపాలెం సర్పంచి తల్లపనేని రవికుమార్, గృహనిర్మాణశాఖ ఏఈ అవినాష్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అశోక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వరరావు, పలువురు అధికారులు, సర్పంచులు ఎంపిటీసీలు పాల్గొన్నారు.

అధికారులను నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శింగరాయకొండ: శింగరాయకొండ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా క్యాట్ ఒలంపియాడ్ పరీక్ష (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్)లో ప్రతిభ కనబరిచారు. నలుగురు విద్యార్థులకు రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతి, 9 మంది విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్, 8 మందికి మెరిట్ సర్టిఫికెట్స్ సాధించినట్లు ప్రిన్సిపాల్ బి.లక్ష్మణ్ తెలిపారు.

క్విజ్‌లో సత్తా చాటిన 'లోటస్' విద్యార్థులు

ప్రజాశక్తి--శింగరాయకొండ

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జరిగిన క్విజ్ పోటీల్లో శింగరాయకొండ లోటస్ హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మొదటి స్థానాన్ని సాధించి జిల్లా స్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన లోటస్ హైస్కూల్ విద్యార్థులు అమల్ సిద్ధిక్, ఇమ్రాన్ మసనం, శివకృష్ణలను స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం

ప్రజాశక్తి-టంగుటూరు

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీడీవో రమణమూర్తి అన్నారు. జరుగుమల్లి వెలుగు కార్యాలయంలో వాలంటీర్ ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం జయరాజ్, సిసిలు పాల్గొన్నారు.

మద్దిపాడు: మండల కేంద్రమైన మద్దిపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉల్లాస్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణానంతరం పుస్తకాలు, పోస్టర్లను ఎంపీడీవో జ్యోతి, ఏపిఎం సుబ్బారావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్: డి3 సెక్షన్ పరిధిలో బుధవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రీనగర్ కాలనీ, మారుతీనగర్, పోలీసు క్వార్టర్స్, యస్‌పి ఆఫీసు, పోలీసు ట్రైనింగ్ కాలేజ్ తదితర ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిఈఈ కెవి పాండురంగారావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

శనగ పంట పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు: మండలంలోని కొణిజేడు, కారుమంచి గ్రామాలలో వ్యవసాయ శాఖ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కొణిజేడు గ్రామంలో సాగు చేసిన శనగ, పొగాకు పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏవో స్వర్ణలత మాట్లాడుతూ ప్రస్తుత వర్షాల వలన శనగ పంట సాగు చేయడం ఆలస్యం అవుతున్న కారణంగా శనగ పంటకు తుప్పు తెగులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కె. సౌమ్య, యన్.సాయి లక్ష్మి, యన్.వేంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

కొండపి: కొండపి మండలంలోని కొండపి, అనకర్లపూడి గ్రామాల్లో ఏవో డి. విజయకుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి కంది పంట పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకట నారాయణ, భరత్ కుమార్ పాల్గొన్నారు.

బొబ్బ వ్యాధికి ఉచిత టీకాలు

ప్రజాశక్తి-కొండపి: గొర్రెల్లో వచ్చే బొబ్బ వ్యాధి నివారణకు ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రవికుమార్ తెలిపారు. మండలంలోని కె.ఉప్పలపాడు, నెన్నూరుపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దులు, ఆవులకు ముద్ద చర్మవ్యాధి నివారణకు టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.ఉప్పలపాడు పశువైద్యాధికారి పేరయ్య పాల్గొన్నారు.

టంగుటూరు: జరుగుమల్లి మండలంలోని వావిలేటిపాడులో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జె.శ్రావణి దూడలకు, గేదెలకు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాగించారు. చూడి పశువులకు, ఎదకు రాని, తిరగ కట్టు పశువులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు సహాయకులు వనజ, వెంకటరావు, మేఘన పాల్గొన్నారు.

మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-దర్శి

ఎస్ఎఫ్ఐ జిల్లా 46వ మహాసభను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్ కోరారు. మహాసభల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ జనవరి 27, 28తేదీల్లో స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 27 ర్యాలీ, బహిరంగ విద్యార్థి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్నకుమార్ హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని నాయకత్వం పాల్గొని విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. దర్శి సమగ్రాభివృద్ధికి అవసరమైన విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తల్లికి వందనం ప్రతి విద్యార్థికి రూ.15000 ఇవ్వాలని, జిఓ నెంబర్ 77 రద్దు చేసి పిజికి రియంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, సంక్షేమ హాస్టళ్లకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని కోరారు. ఖాళీగా ఉన్న వార్డెన్, వంట మనిషి పోస్టులు భర్తీ చేయాలని, ప్రతి విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండు చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఏజెన్సీలకు ఇవ్వకుండా పాఠశాలలోనే వంట ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె విజయ్ మాట్లాడుతూ స్థానికంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తులో విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ఈ మహాసభ వేదిక కానుందన్నారు. మొదటిరోజు జరిగే ర్యాలీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రాష్ట్ర గౌరవాన్ని కాపాడేది చంద్రబాబే : లక్ష్మి

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

విశాఖ ఉక్కు కర్మాగారానికి పునర్వైభవం తీసుకురావడంలో చంద్రబాబు పాత్ర ఎంతో ఉందని టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. జగన్మోహన్‌రెడ్డి కేసులు మాఫీ కోసం విశాఖ ఉక్కుని అమ్మకానికి పెడితే, చంద్రబాబు రాష్ట్రానికే మణిహారమైన ప్లాంట్‌ను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించారని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం పునరుజ్జీవానికి, కేంద్రప్రభుత్వం అందించిన ఆర్థిక ప్యాకేజీ వెనుక చంద్రబాబు పట్టుదల, కృషి ఎంతో ఉందని అన్నారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అన్న నానుడిని శాశ్వతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని తిరిగి నిలబెట్టిన చంద్రబాబు కార్యాచరణపై ప్రజానీకం నుంచి ప్రశంశలు వస్తున్నట్లు తెలిపారు. కేసుల మాఫీ కోసం జగన్‌రెడ్డి ఢిల్లీ పెద్దల చుట్టూ తిరిగితే, వైసీపీ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని, రాష్ట్ర వినాశనాన్ని సరిచేసేందుకు చంద్రబాబు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పిస్తున్నారని అన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత పాలకుల నిర్లక్ష్యం, అత్యాశ కారణంగా మూతపడే స్థితికి చేరింద న్నారు. ప్లాంట్ పునర్వైభవానికి చేయూతనివ్వాలని కార్మికులు రోడ్డెక్కి, ధర్నాలు చేసినా జగన్ సర్కార్ ఖాతరు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం లోకి వచ్చినప్పటి నుండి పోలవరం, అమరావతి నిర్మాణాలతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం పునరుజ్జీవంపై దృష్టిపెట్టిందని అన్నారు.

కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి

ఉపాధి సిబ్బందితో సమీక్ష చేస్తున్న ఎంపిడిఓ

ప్రజాశక్తి-సిఎస్.పురం

ప్రతి గ్రామంలో ఉపాధి కూలీలకు పనులు కల్పించే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఎంపిడిఓ రంగసుబ్బారాయుడు తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. గ్రామాల్లో ఇప్పటివరకు ఎన్ని కుటుంబాలకు వంద రోజులు పని కల్పించారని అడిగి తెలుసుకున్నారు. రోజువారి వేతనం ఎంత లభిస్తుందో వివరించాలని సిబ్బందికి సూచించారు. నీటిని నిలువ చేసేందుకు ఏర్పాటు చేసిన ఇంకుడు గుంటలను ఏఏ గ్రామాల్లో ప్రారంభించారని ప్రశ్నించారు. మంజూరైన గోకుల్ షెడ్లు ఎంత వరకు పూర్తయ్యాయని, మిగతా వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంకా ఎవరైనా మొక్కలు నాటకుండా ఉన్నట్లయితే అలాంటి రైతులను కూడా ప్రోత్సహించి మొక్కలు నాటే విధంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఎపిఓ వ్యాఖ్యవతి, ఇసి రత్నబాబు, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

ఆలయ దుకాణాలకు వేలం పాట

వేలం పాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయం వద్ద ఉన్న షాపులు లీజు హక్కుల కోసం మంగళవారం వేలం పాటలు నిర్వహించారు. ఆలయానికి రూ.41.09లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఆలయం వద్ద ఉన్న షాపులు నిర్వహణ కోసం కందుకూరు దేవాదాయ ధర్మాదాయ ఇన్స్‌పెక్టర్ జిఏ సత్యనారాయణ ఆధ్వర్యంలో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. 16 రకముల షాపులకు వేలం పాటలు నిర్వహించగా నాలుగు షాపుల వేలం వాయిదా వేసినట్లు చెప్పారు. మిగిలిన 12షాపుల వేలం ద్వారా రూ.41.09లక్షల ఆదాయం వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చిన ఆదినారాయణ, సర్పంచ్ షేక్ ఖాదర్బీ బుజ్జి, కొమ్మినేని వెంకట్రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ షర్మిలకు శుభాకాంక్షలు తెలుపుతున్న దర్శి నాయకులు

షర్మిలకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-దర్శి

పిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా వైఎస్ షర్మిలకు అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల రాష్ట్ర చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి హృదయ పూర్వక హార్థక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ఇన్‌చార్జి, కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్లూరి కొండారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

చీమకుర్తి నాగేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి-దర్శి

పౌరాణిక నాటక రంగంలో ఆంధ్ర ఆణిముత్యం, సుప్రసిద్ధ కళామతల్లి ముద్దుబిడ్డ చీమకుర్తి నాగేశ్వరరావు 19వ వర్ధంతి స్థానిక కురిచేడు రోడ్డులోని శ్రీనివాస కళాపరిషత్ (కోరే సుబ్బారావు)లో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దర్శి పరిసర ప్రాంతాల నుండి 20మంది పౌరాణిక నాటక కళాకరులను ఆహ్వానించి హరిశ్చంద్ర పద్యాల పోటీల నిర్వహించారు. ఉత్తమంగా పాడిన 5 మంది కళాకారులను ఎంపిక చేసి వారిని ఘనంగా సన్మానించారు. ముందుగా చీమకుర్తి నాగేశ్వరరావు చిత్రపటానికి పుష్పమాలతో నివాళులు అర్పించారు. కళాకారులు, వారితో పాటుగా వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పద్యాల పోటీలో నెగ్గిన గర్నెపూడి శాంసన్, యేరేసి సుబ్బారెడ్డి, ఐవి సుబ్బయ్య, మీసాల బాలయ్య, గుంటకల బాలకొండయ్యను మానవత సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్, సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, కోరే సుబ్బారావు ఘనంగా సన్మానించారు.

చీమకుర్తికి నివాళులర్పిస్తున్న మానవతా సంస్థ సభ్యులు

పెదవెంకటేశ్వర్లుకు బూచేపల్లి నివాళి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని రాజంపల్లి గ్రామానికి చెందిన వైసిపి జెసిఎస్ మండల కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు తండ్రి పెద్దవెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. పెదవెంకటేశ్వర్లు దిశ దిన కర్మకు స్థానిక ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లిశివ ప్రసాద్‌రెడ్డి పాల్గొని పెద్దవెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - దర్శి

మండలంలోని రాజంపల్లిలోని పార్లి హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులు 43 మందికి స్టడీ మెటీరియల్ ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. దళిత ప్రజాకవి, సాహిత్య అవార్డు గ్రహీత, ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జయంతి సందర్భంగా ఎకెఎస్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత అట్లూరు రామారావు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ అధినేత గొడవ కంటి ప్రశాంతు, ట్రెజరర్ పాల్సన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దర్శి డిఎస్‌పి లక్ష్మీనారాయణ

అట్రాసిటీ కేసుపై విచారణ

ప్రజాశక్తి - దొనకొండ

మండలంలోని రుద్రసముద్రం గ్రామంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుపై దర్శి డీఎస్పీ బి లక్ష్మీనారాయణ మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన మాట వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అతని ఇంటి ప్రక్కన నివసిస్తున్న దుగ్గెంపూడి మల్లిఖార్జున భార్య పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ తరచూ వెంటపడుతూ వేధిస్తూ ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో ఇంట్లోకి వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని, ఈ విషయం గుర్తించిన మల్లిఖార్జున అతన్ని మందలించేందుకు వెంటేశ్వర్లు ఇంటి వద్దకు వెళ్లాడని, ఆ సమయంలో ఇంట్లో వెంకటేశ్వర్లు లేకపోవటంతో అతని భార్య భయపడి బయటకు వెళ్లిపోయిందని తెలిపారు. ఆవేశంకు గురైన మల్లిఖార్జున అతని అనుచరులు వెంకటేశ్వర్లు ఇంటి ప్రక్కన ఉన్న రేకులషెడ్‌ను ధ్వంసం చేసి తగులబెట్టారని తెలిపారు. ఈ సంఘటనలో రెండు బైక్‌లు, ఆటో దగ్ధమయ్యాయని తెలిపారు. సంఘటనలపై ఇరువర్గాలు ఇచ్చిన పిర్యాదుల మేరకు రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో త్రిపురాంతకం సీఐ హస్సాన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గొర్రెలకు టీకాలు వేస్తున్న షీప్ సొసైటీ అధ్యక్షుడు గోపి

ఉచిత పశువైద్యశిబిరం

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని చెన్నపునాయనపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరంను జిల్లా ప్రాథమిక గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు తోడేటి గోపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న జీవాల పెంపకందారులు ప్రభుత్వం అందజేసే టీకాలు ముందస్తుగా వేయించి అంటువ్యాధులను నివారించాలని సూచించారు. కార్యక్రమంలో డిజి పేట పశువైద్యాధికారి డాక్టర్ ఎస్‌కె మునీర్ కొన్ని జబ్బు చేసిన పశువులను పరిశీలించి చికిత్స చేసి పెంపకందారులకు సూచనలు చేశారు. 60 దూడలకు, 900 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఇచ్చారు. 400 సన్నజీవాలకు టీకాలు, 60పశువులకు చికిత్స చేశారు. 4 పశువులకు కృత్రిమ గర్భధారణ చేశారు. 6 పశువులకి చూడి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏనుముల పెద్దసుబ్బయ్య, పశువైద్య సహాయకులు నూర్జహాన్‌గౌస్య, హనుమంత్, శివనారాయణ, వెంకటేశ్వర్లు, నవీన్, వినీత్‌బాబు పాల్గొన్నారు.

ఇఒపిఆర్‌డిగా రమణయ్య

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

ఈఓ పిఆర్డిగా ఉప్పలపాడు పంచాయతీ కార్యదర్శి ఎం రమణయ్యను నియమించారు. ఇక్కడ ఈఓ పిఆర్డీగా పనిచేస్తున్న సుందర రామయ్య బదిలీ కాగా గత నాలుగు నెలలుగా ఈఓ పిఆర్డి లేక పంచాయతీల్లో అభివృద్ధి పనులు ఆగిపోయాయి. గత సమావేశంలోనూ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు. ఇఒఆర్‌డిని నియమించి గ్రామాల్లో పనులు చేసేందుకు అనువుగా పాలన పౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నేపథ్యంలో ఉప్పలపాడు సచివాలంలో గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎం రమణయ్యను ఇంచార్జ్ ఈఓ పిఆర్డీగా నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు ఇచ్చినట్లు ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు తెలిపారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి- అద్దంకి

రైతులు మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలపరిధిలోని వెంకటాపురం, విప్పర్ల వారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ మొక్కజొన్న లో కత్తెర పురుగును గుర్తించినట్లు తెలిపారు. దాని నివారణ కోసం ఎమమెక్టిన్ బెంజోఏట్ 100గ్రాము ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. ఉద్యాన శాఖ అధికారి ఎస్ దీప్తి మాట్లాడుతూ రైతులకు రాయితీపై బిందు మరియు తుంపర సేద్య పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పాకనాటి అంజిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : మినుము పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు అక్తర్ హుస్సేన్ తెలిపారు. పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాజోలు ఆళ్లవారిపాలెం గ్రామాల్లో సాగు చేసిన మినుము పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ మినుములో పల్లాకు తెగులు నివారణకు పల్లాకు తెగులు ఉధతి తక్కువగా ఉన్నప్పుడే , తెగులు సోకిన మొక్కలను పీకి వేసి నాశనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఒ మహేష్ బాబు, ఎఇఒలు, విఎఎలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మేరమెట్ల : మండల పరిధిలోని రావినూతల, కోరిశపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు కే.ధనరాజ్ రైతులతో మాట్లాడారు. రబీలో సాగు చేసిన ప్రతి పంటకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి యలమంద ,ఎఇ పి. శ్రీనివాసరావు ,జడ్‌పిఎన్‌ఎఫ్ టీం సభ్యులు ,విఎఎలు,బిహెచ్ఒలు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో మొక్కొజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

అమృతలూరులో పంటలు పరిశీలిస్తున్న అధికారులు

అమృతలూరు : మండల పరిధిలోని ప్యాపర్రు, బోడపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒఉయ్యూరు లోకేశ్వరి మాట్లాడుతూ అపరాల పంటల్లో 25 నుంచి 30 రోజుల లోపు కలుపు నివారణకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. కలుపు నివారణకు మందు పిచికారీ చేసే సమయములో భూమిలోపల తేమ ఉండే విధంగా చూడాలన్నారు. అక్కడక్కడ పైరు పై బూడిద తెగులు కనిపిస్తుందని దీని నివారణకు ఇండెక్స్ మందు ఎకరాకు 100 గ్రాములు చొప్పున పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

పర్చూరు : మండల పరిధిలోని అన్నంబొట్లవారిపాలెం, తన్నీరు వారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ రామ్మోహన్‌రెడ్డి రైతులతో కలిసి శనగ పంటను పరిశీలించారు. అనంతరం ఎఒ మాట్లాడుతూ శనగ పంటలో తుప్పు లేదా కుంకుమ లేదా కాటుక తెగులు వచ్చే అవకాశం ఉందన్నారు. శనగ పంట సాగు చేసిన రైతులు ముందు జాగ్రత్తగా హెక్సాకోనజోల్ లేదా టేబుకోన జోల్ లేదా క్లోర్ తలోనిల్ అనే మందును పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది హేమలత, వై.శ్రీకాంత్ ,తన్నీరు వారిపాలెం సర్పంచి ఆల వెంకటరావు,అన్నంబొట్లవారి పాలెం సర్పంచి నెల్లూరి రామారావు, నాయకులు, అప్పలనేని నరేంద్ర, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

కారంచేడు : రైతులు ఫిబ్రవరి 15 లోపు ఈ- క్రాప్ నమోదు చేయించు కోవాలని ఎఒ కె. సుధీర్ బాబు చెప్పారు. మండలపరిధిలోని పోతిన వారిపాలెం, తిమ్మిడిదపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ శనగ పంటకు ఆశిస్తున్న తెగుళ్ళు, పొగాకు పంటలో వస్తున్న ఆకు ముడత తెగుళ్ళపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి సిహెచ్. కిషోర్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



మహిళకు రక్తం అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

మహిళకు రక్తదానం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలోని నర్రావారిపాలెం చెందిన పూసపాటి శివపార్వతి అనే మహిళ రక్తహీనత సమస్యతో బాధపడుతోంది. వైద్యులను సంప్రదించగా అత్యవసరంగా రక్తం ఎక్కించాలని సూచించారు. శివపార్వతి కుటుంబ సభ్యులు రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్,కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు సంప్రదించారు. దీంతో రోటరీ క్లబ్ ప్రతినిధులు అద్దంకి పట్టణానికి చెందిన స్టాఫ్‌వేర్ ఉద్యోగి నెల్సంకి వెంకటేశ్వర్లును ప్రోత్సహించి మహిళకు ఓ పాజిటివ్ రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు,పూర్వ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

23న విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చెరుకుపల్లిలో ఈనెల 23న విద్యుత్ ఆదాలత్ మరియు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు బాపట్ల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గువ్వల ఆంజనేయులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చెరుకుపల్లి సంత బజారు చివర శివాలయం వద్ద శ్రీ రామశాస్త్రి కళ్యాణ మండపంలో విద్యుత్ అదాలత్ మరియు అవగాహన సదస్సు కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రెసెల్ (సిజిఆర్ఎఫ్) విజయవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్ ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మానుయేల్ మరియు ఫోరం సభ్యులు, బాపట్ల సూపరింటెండెంట్ ఇంజినీర్ బాపట్ల జిల్లా మరియు విద్యుత్ అధికారులు పాల్గొంటారన్నారు. బాపట్ల డివిజన్ పరిధిలోని బాపట్ల, పొన్నూరు, చెరుకుపల్లి సబ్ డివిజన్ల పరిధిలోని వినియోగదరులు తమ ఫిర్యాదులు మరియు సమస్యలను రాత పూర్వకంగా అందజేయాలన్నారు. సమస్యలు తెలిపేవారు తమ సర్వీస్ కనెక్షన్ నెంబరు, పూర్తి చిరునామా, సెల్ ఫోన్ నెంబరు వివరాలతో రాతపూర్వకంగా అర్జీలు అందజేయాలని కోరారు.

రహదారి భద్రతలు పాటించాలి

ప్రజాశక్తి- అద్దంకి

ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ రహదారి భద్రతలు పాటించాలని అద్దంకి సిఐ ఆరాధ్యుల సుబ్బరాజు తెలిపారు. స్థానిక ఆర్‌టిసి గ్యారేజీ వద్ద రోడ్డు భద్రతా వారోత్సవాలు సందర్భంగా ఆర్‌టిసి సిబ్బంది మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బరాజు మాట్లాడుతూ వాహనచోదకులు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఆర్‌టిసి డిపో మేనేజరు రామమోహనరావు మాట్లాడుతూ ఈనెల 16 నుంచి ఫిబ్రవరి 15 వరకూ రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి అధికారులు డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పరిశీలన

ప్రజాశక్తి- చుండూరు

మండల పరిధిలోని గ్రామాల్లో రూ.15,000 వేల వికలాంగ పింఛను పొందుతున్న లబ్ధిదారుల అర్హతలను మంగళవారం పరిశీలించారు. గుంటూరు జిజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ బిఎన్‌బిజై.కష్ణ బృందాలు ఏర్పడి మొత్తం 29 పింఛన్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంఓల చుండూరు ప్రభుత్వ వైద్యాధికారి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులను పరీక్షిస్తున్న పశువైద్యుడు

ఉచిత పశువైద్యశిబిరం

ప్రజాశక్తి - రేపల్లె

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు బెల్లంకొండ నాంచారయ్య తెలిపారు. మండల పరిధిలోని మోల్లగుంట, చెన్నుపల్లివారిపాలెం గ్రామ పంచాయతీలో మంగళవారం ఉచిత పశువైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులుకు నట్టల నివారణ మందులు అందజేశారు. తిరగకట్టే పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముత్తిరెడ్డి జయరామయ్య, బొబ్బర్లంక పశువైద్యాధికారి డాక్టర్. పి. మీనాక్షిదేవి, పశు సంవర్ధక సహాయకులు కుమారి, స్వాతి ,పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ రేపల్లె ఏడీ డాక్టర్ బి.నాంచారయ్య తెలిపారు. మండల పరిధిలోని బొర్రావారిపాలెంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ పశుపోషకుల ఆర్థికాభివద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పశుశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో 200 గేదెలకు, 39 దూడలకు, 100 గొర్రెలకు, 50 కోళ్లకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 39 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించినట్లు పశువైద్యాధికారి డాక్టర్ ఎం.హేమ ప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కేసన నాగముత్యాలమ్మ సోమయ్య, ఎంపిటిసి బొర్రా సురేంద్ర, సంఘం డెయిరీ సొసైటీ అధ్యక్షుడు బొర్రా పిచ్చన్న, సత్యసాయి సేవ సమితి మెంబర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి- వేమూరు

వేమూరు నియోజకవర్గ పరిధిలోని భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామానికి చెందిన నీలా వెంకటరామయ్య ,నీలా కేశవరావు, కొల్లూరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన నల్లబండ తిరపతమ్మ, నెమ్మ క్రిష్ణవేణికి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన నిధులను ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు చేతుల మీదుగా అందజేశారు. నీలా వెంకటరామయ్య రూ.35,350, నీలా కేశవరావుకు రూ.20,524, నల్లబండ తిరపతమ్మకు రూ.45,350, నెమ్మ కృష్ణవేణికి రూ. 30,786 కలిపి మొత్తం రూ.1,32,010 చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపల్లె : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.ఆరుగురు బాధితులకు రూ.8,05,693 లక్షల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సిఎం సహాయనిది ద్వారా వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ పంతాని మురళీధరరావు, టిడిపి గ్రామీణ అధ్యక్షుడు రేపల్లె రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

గానాల రామ్మూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి - చీరాల

చీరాల,పేరాల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం, చీరాల నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణుల ఆశాజ్యోతి కీర్తిశేషులు, మాజీ ఎమ్మెల్సీ బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి జయంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గానాల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ కడలి జగదీష్ కుమార్, ఎపి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొర్రెపాటి ప్రభాకర్ విశ్వకర్మ, చీరాల,పేరాల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఇంకొల్లు వీరభద్రుడు, పట్టణ కోశాధికారి ఆదిమూలం ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షుడు ఇంకొల్లు హేమ సుందర్, వడ్రంగల సంఘం పట్టణ నాయకుడు గుంట ముక్కల బ్రహ్మం, చీరాల నియోజకవర్గ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఫణిదపు శివాంజనేయ ప్రసాదు, ప్రధాన కార్యదర్శి చోడ గిరిధర్, అనంత శ్రీరామ్ చంద్రరావు ,ముదపాక లక్ష్మి విశ్వనాధచారి , వెల్లంకి కష్ణమూర్తి, నాయకులు నెల్లిపూడిబ్రహ్మం, నెల్లిపూడి అప్పారావు , గిన్నెల వీరబ్రహ్మం, న్యాయ సలహాదారుడు కొనికి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు రంగం సిద్ధం

- నేడు భూములు పరిశీలించనున్న కేంద్ర విమానయాన సంస్థ ప్రతినిధులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్, కొత్తపట్నం

జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు కల త్వరలోనే సాకారం కానుంది. ఎయిర్‌పోర్ట్ పనులు మరింత వేగవంతం కానున్నాయి. కొత్తపట్నం మండలం అల్లూరు – ఆలూరు– గాదెపాలెం గ్రామాల్లో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత భూములను పరిశీలించేందుకు కేంద్ర విమానయాన సంస్థ ప్రతినిధులు బుధవారం జిల్లాకు రానున్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా అధికారులతో కలిసి వారు ఎయిర్‌పోర్ట్ భూములను పరిశీలించనున్నారు.

నెరవేరనున్న జిల్లా వాసుల చిరకాల వాంఛ

గతంలో బ్రిటీష్ వారి కాలంలో దొనకొండలో విమానాశ్రయం ఉండేది. తరువాత కాలంలో దొనకొండలో విమానాశ్రయం శిథిలాలు మాత్రమే నేటికి దర్శనమిస్తున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన

మ్యాపును పరిశీలిస్తున్న ఆర్‌డీవో లక్ష్మి

తరువాత ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పలు ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. అదేవిధంగా కేంద్ర విమానయాన, సివిల్ ఏవియేషన్ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు సైతం ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్‌పోర్ట్‌ల ఏర్పాటుకు కేంద్రం సుముఖంగా ఉందని గతంలోనే ప్రకటించారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయాలని గతంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పార్లమెంట్‌లో కోరారు. కొత్తపట్నం మండలం అల్లూరు– ఆలూరు– గాదెపాలెం గ్రామాలలో 650 ఎకరాల వాన్‌పిక్ భూములలో ఎయిర్‌పోర్ట్ నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేశారు. కేంద్ర విమానయాన సంస్థ ప్రతినిధులు ఎయిర్‌పోర్ట్ భూముల పరిశీలనకు వస్తున్న నేపథ్యంలో ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మి ప్రసన్న, కొత్తపట్నం మండల తహశీల్దార్ పి.మధుసూదన రావు, రెవెన్యూ అధికారులు మంగళవారం భూములను పరిశీలించారు. అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు ఒంగోలు ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు.

నేడు రానున్న కేంద్ర విమానయాన సంస్థ ప్రతినిధులు

జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుపై భూముల పరిశీలనకు కేంద్ర విమానయాన సంస్థ ప్రతినిధులు బుధవారం జిల్లాకు రానున్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా అధికారులతో కలిసి వారు ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత భూములను పరిశీలించనున్నారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ ఫీజిబిలిటీపై వారు కేంద్రానికి నివేదిక ఇవ్వనున్నారు.

బాలాజీని అభినందిస్తున్న కిరణ్ కుమార్

బాలాజీకి జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-టంగుటూరు

మహతి సాహితీ సంస్థ స్థాపకుడు, కవి, టంగుటూరు ఎంఈవో, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్ జిల్లా కార్యదర్శి మహతి తన్నీరు బాలాజీకి కీర్తి జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఈయన కందుకూరులో మహతి సాహితీ సాంస్కృతిక సంస్థను స్థాపించి అనేక అష్టావధానాలు, కవి సమ్మేళనాలు, పద్య కవితా పోటీలు నిర్వహించారు. తెలుగు కీర్తి పురస్కారాన్ని అందుకున్న బాలాజీని డీఈవో ఏ.కిరణ్ కుమార్, ఉపవిద్యాధికారి ఏ.చంద్రమౌళీశ్వర రావు, డీసీఈబీ సెక్రటరీ మర్రి శ్రీనివాస్, ఎంఈఓలు కిషోర్ బాబు, చెంచుపున్నయ్య, వెంకారెడ్డి, నాగేంద్రవదన్, రామారావు, హరిబాబు, రమణయ్య, స్కౌట్స్ అండ్ గైడ్ అసోసియేషన్ కార్యవర్గం పి.వెంకటరావు, శేషారావు, హెబ్సిబా తదితరులు బాలాజీని అభినందించారు.

చీమకుర్తి నాగేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

తన గాత్రంతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అభినవ హరిశ్చంద్రుడు చీమకుర్తి నాగేశ్వరరావు అని పలువురు కొనియాడారు. మంగళవారం చీమకుర్తి నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా చీమకుర్తిలో పోలీస్ స్టేషన్ సెంటర్లోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.జవహర్, ఒంగోలు గెలాక్సీ గ్రానైట్స్ అధినేత చలువాది బదరీ నారాయణ మాట్లాడుతూ చీమకుర్తికి గ్రానైట్ ద్వారా పేరు ప్రఖ్యాతులు రాకమునుపే తన గాత్రంతో హరిశ్చంద్రుడి పాత్రకు జీవం పోసిన నాగేశ్వరరావు ఆంధ్రుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. చీమకుర్తి ఊరి పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్న నాగేశ్వరరావు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బండ్ల డేవిడ్, మున్సిపల్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, వైయస్ భారతి సేవా సమితి అధ్యక్షురాలు రాజ సులోచన, వృద్ధాశ్రయం వ్యవస్థాపకులు ఎస్కే ఖాదర్‌బాషా, పిన్నిక శ్రీను, ఇస్తర్ల శంకర్, సిహెచ్ ఎలమంద, హరినాథ్ బాబు, చీమకుర్తి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చీమకుర్తి నాగేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న నాయకులు

జీజీహెచ్‌లో అరుదైన సర్జరీ విజయవంతం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మరో అరుదైన సర్జరీని వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. రైనోస్పోరిడియోసిస్ వ్యాధి మరింత విస్తరించి కండ ముక్కు రంధ్రాన్ని మూసివేసిన పరిస్థితుల్లో శ్వాస కూడా తీసుకోలేని ఓ మహిళకు వైద్యులు సర్జరీ చేశారు. గతంలో రెండుసార్లు ప్రైవేట్ ఆసుపత్రులలో ఆపరేషన్ ఫెయిల్ అయిన నేపథ్యంలో జీజీహెచ్ వైద్యులు నిబద్ధత, నైపుణ్యంతో మూడోసారి సర్జరీని సక్సెస్ చేశారు. ఈ సందర్భంగా జీజీహెచ్‌లో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ టి.జమున, ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ఏడుకొండలరావు వివరాలను వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన నందిని ముక్కు రంధ్రం మూసుకుపోయి శ్వాస తీసుకోవటంతో ఇబ్బందులు పడుతుంటే ఈఎన్‌టి వైద్యులను సంప్రదించారు. రోగిని పరీక్షించిన వైద్యులు బయాప్సీ పరీక్షలు చేసి, ఆమెకు వచ్చిన వ్యాధి రైనోస్పోరిడియోసిస్‌గా గుర్తించారు. గతంలో పలు మార్లు ఆపరేషన్లు జరిగినా వ్యాధి మరింత విస్తరించి కండ ముక్కు రంధ్రాన్ని మూసి వేసి శ్వాస కూడా తీసుకోలేని పరిస్థితుల్లో ఆపరేషన్ విజయవంతంగా చేశారు. మళ్లీ ఈ వ్యాధి తిరగబెట్టడం, లక్షణాలు కానీ కనిపించకపోవడంతో నందిని కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. జీజీహెచ్ ఈఎన్‌టి విభాగ వైద్యులను, ఆపరేషన్‌లో భాగస్వామ్యులైన డాక్టర్ల బృందాన్ని వారు అభినందించారు.

మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ జమున, ప్రిన్సిపాల్ ఏడుకొండలరావు

జ్వరపీడిత గ్రామాల్లో డిఎంహెచ్‌ఒ పర్యటన

ప్రజాశక్తి-కొండపి

జ్వరపీడిత గ్రామాలైన మండలంలోని పెరిదేపి, ముప్పవరంలో మంగళవారం డిఎంహెచ్‌ఓ టి.వెంకటేశ్వర్లు పర్యటించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాలలోని జ్వరపీడితలను ఆయన నేరుగా కలుసుకొని వారితో మాట్లాడారు. విష జ్వరాలు ప్రబలటానికి కారణం పారిశుధ్య లోపమే కారణమన్నారు. ఇంటిపరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమకాటు వలన వచ్చే ఇలాంటి వ్యాధులను తగ్గించుకోవడానికి దోమలనుంచి రక్షించుకోవడమే పరిష్కారం అన్నారు. అనంతరం సిబ్బంది దిని గ్రామంలో నాలుగు రోజులపాటు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెట్లూరు ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ అనూష, డాక్టర్ ప్రియాంక, ఆరోగ్య వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

భూసేకరణ వేగవంతంగా పూర్తిచేయాలి

వీక్షణ సమావేశంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి జాతీయ రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణపై జిల్లా కలెక్టర్ తో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో 20 జిల్లాలలో 87 జాతీయ రహదారులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారి నిర్మాణాల భూసేకరణ కు నిధుల కొరత లేదని ఆయన అన్నారు. బాపట్ల జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో రెండు జాతీయ రహదారులు మంజూరు అయ్యాయన్నారు. జిల్లాలో ఓడరేవు –పిడుగురాళ్ల 167ఏ జాతీయ రహదారి మరియు బెంగుళూరు– విజయవాడ జాతీయ రహదారి 544జి పనులకు భూసేకరణ చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. రెండు జాతీయ రహదారులకు సంబంధించి మిగిలిన 3.5 కిలోమీటర్ల రహదారులకు భూసేకరణ అవార్డు పాస్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాల కోసం అవార్డు పాస్ చేసిన భూములకు సంబంధించి నష్టపరిహారం 10 రోజుల్లో రైతులకు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. బాపట్ల నుండి జిల్లా కలెక్టర్ తో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ జిల్లా రెవెన్యూ అధికారి జి .గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వెంకట మురళి జేసీ ప్రఖర్‌జైన్

రోడ్డు ప్రమాదాలను అరికడతాం: ఎస్ఐ

ప్రజాశక్తి-టంగుటూరు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు అన్నారు. ప్రస్తుతం పొగాకు సీజన్ జరుగుతున్నందున మండల పరిధిలోని కూలీల భద్రతకు రైతులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. మంగళవారం రైతులకు, కూలీలకు అవగాహన కల్పించారు. ట్రాక్టర్ల మీద ఎత్తుగా పొగాకును అధిక లోడు వేసుకొని తీసుకొని పోవడం, దానిమీద పచ్చాకు కూలీలను పరిమితికి మించి కూర్చోబెట్టడం ప్రమాదకరం అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

కాపులకు 'ఒడా' ఛైర్మన్ పదవి కేటాయించాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం గెలుపుకు కృషి చేసిన కాపులకు ఒడా ఛైర్మన్ పదవి కేటాయించాలని ప్రకాశం జిల్లా కాపు సంఘ అధ్యక్షులు కొక్కిరాల సంజీవ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక రాంనగర్‌లోని సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాపులకు ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాలలో 2024 ఎన్నికల్లో ఒక ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వలేదని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర నామినేటెడ్ పదవులలో ఒక్క పదవి కూడా ఇవ్వలేదన్నారు. కాపులు ప్రకాశం జిల్లాలో సుమారు మూడు లక్షల ఓటర్లు ఉన్నా ఎలాంటి ప్రాధాన్యత లేదన్నారు. 95 శాతం కాపులు కూటమి అధికారంలోకి రావడానికి కష్టపడి ఓట్లు వేశారన్నారు. ఒడా ఛైర్మన్ పదవిని కాపులకే కేటాయించి ఎమ్మెల్యే దామచర్ల ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని నిరూపించుకోవాలని కోరారు. సంఘ ఉపాధ్యక్షుడు చిల్లర హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో నామినేటెడ్ పదవులలో కాపులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి నారాయణ, నంద్యాల శ్రీనివాసరావు, పూల శ్రీను, మేకల నారాయణ, చెన్నంశెట్టి శివ, లింగిశెట్టి సుబ్బారావు, శెట్టి సుబ్రమణ్యం, శనగల కిరణ్, ఉంగరాల మురళి, అడుసుమల్లి వీరబ్రహ్మం, లింగిశెట్టి బ్రహ్మనాయుడు,నూశెట్టి రామకృష్ణ, పూటకూళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.